క్లుప్తంగా

## తీన్మార్ మల్లన్నపై పోలీసులకు ఫిర్యాదు



చౌటుప్పల్ : ఏసీపీకి ఫిర్యాదు చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

**చౌటుప్పల్ :** రెడ్డి సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరుతూ చౌటుప్పల్ రెడ్డి సంఘం ప్రతినిధులు గురువారం ఏసీపీ మధుసూదన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధిగా ఉండి అందరిని ఆదర్శంగా నిలవాల్సిన వ్యక్తి సోయి మర్చి ఇతర సామాజికవర్గాలను కించపర్చడం సరికాదన్నారు. సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉన్న రెడ్డి సామాజిక వర్గాన్ని కావాలని గత కొన్ని రోజులుగా తీన్మార్ మల్లన్న టార్గెట్ చేశాడన్నారు. తన రాజకీయ అవసరాల కోసం తమను కించపరిస్తే సహించేది లేదన్నారు. వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు కందాల జంగారెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, వినయ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, మహేందర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## నిమ్మరెడ్డి రాజశేఖర్ రెడ్డికి డాక్టరేట్



**రామన్నపేట :** మండలంలోని కుంకుడుపాముల గ్రామానికి చెందిన నిమ్మ రెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఆంధ్రా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ ఎల్.క్రిష్ణకాంత్‌రెడ్డి, డాక్టర్ హిమంబింధు పర్యవేక్షణలో రసాయనశాస్త్రంలో టోటల్ సింథసిస్ ఆఫ్ లాక్టోన్ కంటేనింగ్ నాచురల్ ప్రోడక్ట్స్ సుమాలాక్టిన్ ఎ, పాండన్‌గోలైడ్ 1 అండ్ విట్టరిలైడ్ ఎ అనే క్యాన్సర్‌పై చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. ప్రస్తుతం ఆయన ఆరజెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్‌లో అసిస్టెంట్ సైంటిస్ట్‌గా పని చేస్తున్నారు. డాక్టరేట్ పట్టాను సాధించిన రాజశేఖర్‌రెడ్డిని పలువురు గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా రథోత్సవం

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీభావనాఋషి-భద్రావతిల రథోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోల ఆలయ అధ్యక్షుడు గోశిక నర్సింహ, ఉపాధ్యక్షుడు గంజి వెంకటేశం, బడుగు సుజాత, గోశిక భావనాఋషి, సుంచు రాజు, పాలకవర్గం గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పపని రామకృష్ణ, అప్పం జనార్దన్, శ్రీలత పాల్గొన్నారు.

## ఉపాధి పనుల పరిశీలన

**గుండాల :** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గురువారం డీఆర్‌డీఓ నాగిరెడ్డి పరిశీలించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెండు పూటలా పనులు చేయాలని కూలీలకు సూచించారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ దేవేందర్‌రావు, ఏపీఓ ఇమ్మాన్యుయల్, పంచాయతీ కార్యదర్శి సోఫియా, ఈసీ పల్లవి, పీఏ మత్స్యగిరి పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**చౌటుప్పల్ :** మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య, దివీస్ జనరల్ మేనేజర్ వి.బాలకిశోర్ జంగయ్య, దివీస్ ప్రతినిధులు శివప్రసాద్, ఉమ, మహేష్, రంగారావు, గోపి, సాయికృష్ణ పాల్గొన్నారు.

## జూలూరులో విషాదఛాయలు

**భూదాన్‌పోచంపల్లి:** భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన యువతి హైదరాబాద్‌లోని హబ్సిగూడలో తన బంధువుల ఇంట్లో బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలూరు గ్రామానికి చెందిన దాసరి నాగార్జునకు ముగ్గురు కుమార్తెలు సంతానం. పెద్ద కుమార్తె గౌతమి(26) డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లుగా హైదరాబాద్‌లో హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. బుధవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని హబ్సిగూడలో ఉంటున్న తన చిన్నాన్న దాసరి మైసయ్య ఇంటికి వెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో చిన్నమ్మ జ్ఞానితకు ఫోన్ చేసింది. తాను ఆస్పత్రిలో ఉన్నానని, వచ్చే వరకు సాయంత్రం అవుతుందని, ఇంటి తాళంచెవి కిటికీ పక్కన ఉందని జ్ఞానిత చెప్పింది. గౌతమి తాళం తీసుకొని ఇంట్లోకి వెళ్లింది. అనంతరం ఇంట్లో ఒంటరిగా ఉన్న గౌతమి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన మైసయ్య కుమారుడు గమనించి భయంతో ఇరుగుపొరుగు వారిని పిలిచాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గౌతమి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం గౌతమి మృతదేహాన్ని గురువారం సాయంత్రం స్వగ్రామం జూలూరుకు తీసుకొచ్చారు. ప్రేమ వ్యవహారమే గౌతమి ఆత్మహత్యకు కారణమని అని తెలుస్తోంది. గౌతమి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదగిరిగుట్ట : బాలికల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినితో మాట్లాడుతున్న అధికారులు



ఆత్మకూరు(ఎం) : టెన్త్ విద్యార్థి స్పందనతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజారామ్



మోత్కూరు : విద్యార్థితో మాట్లాడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్, ఎంఈఓ

**ఆలేరురూరల్ :** పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అన్నారు. మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన టెన్త్ విద్యార్థి బండి హేమంత్ ఇంటికి గురువారం తెల్లవారుజామున ఆయన వెళ్లి విద్యార్థి ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా స్టడీ చైర్, ప్యాడ్ అందజేశారు. మండల అధికారులు విద్యార్థులు ఇంటికి వెళ్లి వారు చదువుతున్న క్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి గోపాల్, ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, ఎమ్మార్వో అంజిరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**చదువుతోనే భవిష్యత్**

**భువనగిరి :** చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఆర్‌జేడీ విజయలక్ష్మి అన్నారు. ప్రేరణ కార్యక్రమంలో భాగంగా డీఈఓ సత్యనారాయణతో కలిసి గురువారం ఉదయం పట్టణంలోని భాగాయత్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఇంటికి తెల్లవారుజామున వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థినికి స్టడీ చైర్, రైటింగ్ ప్యాడ్‌ను అందజేశారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు. పట్టణంలోని బీచ్‌మహల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆర్‌జేడీ విజయలక్ష్మి మోటివేషన్ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థకు చెందిన మోటివేషన్ శిక్షకుడు బాబురావు, డీఈవో నారాయణ, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, సత్యనారాయణరెడ్డి, నర్సింహులు తదితరులు ఉన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం, సర్వేల్ గ్రామాల పరిధిలోని జెడ్పీ, ఆదర్శ పాఠశాలలోని విద్యార్థుల ఇంటికి అధికారులు గురువారం తెల్లవారుజామున వెళ్లి విద్యార్థులను మేల్కొలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌లు, ఎక్సైజ్ సీఐ బాలజీనాయక్, తహసిల్దార్ కృష్ణ, ఎంపీఓ నర్సింహరావు, బాలప్రసాద్ ఉన్నారు.

**విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలి**

**వలిగొండ :** విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదవాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తెల్లవారుజామున పదో తగరగతి విద్యార్థుల ఇళ్లకు అధికారులు వెళ్లి విద్యార్థులను పలికరించారు. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మల్లేపల్లికి చెందిన ఎర్ర ఉపేందర్, ఉమాచందర్, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి మండల కేంద్రంలోని కోనేటి శివరామరాజు, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ నాగారం గ్రామానికి చెందిన గోళ్ల కార్తీక్ ఇళ్లకు వెళారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేందర్, సైదారెడ్డి, గోపి, స్వామి పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**'సీ' గ్రేడ్ విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి**

**యాదగిరిగుట్ట:** ప్రభుత్వ పాఠశాల్లోని 'సీ' గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి మండల ప్రత్యేకాధికారి సబితా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చ దువుతున్న విద్యార్థుల ఇళ్లకు గురువారం తెల్లవారుజామున అధికారులు వెళ్లి పలకరించారు. పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బాలికల హాస్టల్ వార్డెన్ సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబీరా బేగం, ఉపాధ్యాయులు బీబీ, బాల భవాని, నాగలక్ష్మీ, మంజుల, రజియా, సోమిరెడ్డి పాల్గొన్నారు.

**మోటకొండూర్:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల ప్రత్యేకాధికారి డీసీఓ శ్రీధర్ అన్నారు. వేకప్ స్టూడెంట్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఇంటికి తెల్లవారుజామున వెళ్లి చదువుతున్నారా లేదా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగదివ్య, ఎంపీడీఓ ఇందిర, ఎంఈఓ రఘురాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, రాజగోపాల్ పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం ఆ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల ఇంటికి తెల్లవారుజామున వెళ్లి విద్యార్థులను నిద్ర లేపారు. పరీక్షలకు ఏ విధంగా చదవాలో వారికి తెలియజేశారు. తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మురళీ కృష్ణ, హరిశంకర్, నాగసుధ, నరేష్ రాందన్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు :** విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ డి.బాలాజీ, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డిలు అన్నారు. విద్యార్థుల ప్రేరణ కార్యక్రమంలో భాగంగా గురువారం తెల్లవారు జామున పదవ తరగతి విద్యార్థుల ఇంటికి వెళ్లి వారు ఎలా ఎలా చదువుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో వార్డెన్ జ్యోతి, రాజాలుబాయ్ పాల్గొన్నారు.

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటికి గురువారం తెల్లవారుజామున అధికారులు వెళ్లి పలకరించారు. విద్యార్థులతో మాట్లాడి ఎలా చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ రాములు నాయక్, ఎంఈఓ కొత్త మహదేవ రెడ్డి, పంచాయతి కార్యదర్శి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ అన్నారు. గురువారం తెల్లవారు జామున పదవ తరగతి బోధించే ఉపాధ్యాయులు తమ దత్తత విద్యార్థుల తలుపుతట్టే కార్యక్రమం నిర్వహించా రు. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి సూచనలు చేశారు. ఆయనవెంట మండల విద్యాధికారి జి. జ్యోతి, సీనియర్ ఉపాధ్యాయులు సృజన తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థుల తలుపుతట్టిన అధికారులు**

**గుండాల :** మండలంలోని సుద్దాల, సీతారాంపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటికి గురువారం తెల్లవారుజామున పలువురు అధికారులు వెళ్లారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలోని పదవ తరగతి విద్యార్థి మలిపెద్ది విజయ్‌రెడ్డితో పాటు గ్రామంలో ఉన్న 9మంది విద్యార్థులను నిద్ర లేపి చదవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ అగ్గిరాముడు, ఉపాధ్యాయులు గిరివర్దన్, వెంకట్ రాంరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

**అడ్డగూడూరు :** మండల పరిధిలోని చిన్నపడిశాల గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థి మంటిపెల్లి స్పందన ఇంటికి గురువారం తెల్లవారు జామున ఎంపీడీఓ శంకరయ్య వెళ్లారు. పదవ తరగతి పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టడీ చైర్, పరీక్ష ప్యాడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యాయులు స్వప్న, తిలక్ పాల్గొన్నారు.

**పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి**

**గుండాల :** పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని తహసీల్దార్ జలకుమారి అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం రాత్రి బస చేశారు. అంతకు ముందు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తానన్నా రు. ఆమె వెంట విజయలక్ష్మి, ఎంఆర్ఐ అనసూయ, ఉపాధ్యాయురాలు శోభారాణి ఉన్నా రు.



యాదగిరిగుట్ట రూరల్ : పెద్దకందుకూరులో విద్యార్థి ఇంటి వద్ద ఉపాధ్యాయులు



వలిగొండ : మల్లెపెల్లిలో విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి



అడ్డగూడూరు : చిన్నపడిశాలలో టెన్త్ విద్యార్థికి స్టడీ చైర్, ప్యాడ్ అందజేస్తున్న ఎంపీడీఓ శంకరయ్య

## కేంద్ర బడ్జెట్‌పై నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం

**చౌటుప్పల్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశీ పెట్టుబడులకు అవకాశం కల్పించారని, జీవితబీమాను ప్రైవేటీకరణ చేశారన్నారు. వ్యవసాయ రంగానికి గతంలో పోలిస్తే రూ.10వేల కోట్లు తగ్గించారని తెలిపారు. ఉపాధిహామీ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, యాదయ్య, సుదర్శన్, పల్లె మధుకృష్ణ, నందీశ్వర్, శ్రీశైలం, వెంకటేశం, పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న మాధవిలత

**భువనగిరి :** విద్యార్థులు బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మాధవిలత అన్నారు. గురువారం మండలంలోని అనంతారం గ్రామ పరిధిలోని మహాత్మాజ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బాలల హక్కులు, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండడంతో పాటు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన భూములు కాపాడాలని వినతి

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో అన్యాక్రాంతమైన శ్రీ రాజగోపాలస్వామి దేవస్థాన భూములను కాపాడాలని కోరుతూ పలువురు గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సర్వేనెంబర్ 460/1460/260/3లోని దేవస్థాన భూమిని కొందరూ కబ్జా చేసి సాగు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు చింతల రామకృష్ణ, మాజీసర్పంచులు బండి కృష్ణ, టింగిల్‌కార్ వెంకటేశ్, పానుగంటి లింగస్వామి, రాజారాం, బద్దం రాజేశ్వర్, ఎర్ర లక్ష్మన్, చింతల ఉపేందర్‌రెడ్డి, సుధాకర్, గరిసె మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఆత్మకూరు(ఎం) : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**ఆత్మకూరు(ఎం):** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎం.పద్మ, సిబ్బంది స్వరూప, సంధ్యారాణి, భారతమ్మ, జావెద్ సుల్తానా, సరిత, క్రాంతికుమారి, అంజుమ్‌రా, స్వప్న, రజిత, మహేశ్వరి పాల్గొన్నారు.

**విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**

**రాజాపేట :** మండలంలోని రఘునాథపురం ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రజాప్రతినిధులుగా రాజకీయ నాయకులుగా వ్యవహరించి అలరించారు. ప్రధానోపాధ్యాయులుగా డి. సౌజన్య, డీఈఓగా అఖిల, కలెక్టర్‌గా లిప్సిక, ఎమ్మెల్యే యూనిస్ బాబా, జెడ్పీ చైర్మన్‌గా విశాల్, సర్పంచ్‌గా బింగి సాయితేజ వ్యహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలి

**ఆత్మకూరు(ఎం):** ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మరోసారి అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న నర్సిరెడ్డి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేశారన్నారు. విద్యారంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టప్రా జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ లింగ అరుణమ్మ, నాయకులు ఇటికాల మల్లేశం, లక్ష్మి, డి. వెంకన్న పాల్గొన్నారు.

**మోత్కూరు :** అలుగుబెల్లి నర్సిరెడ్డి గెలుపునకు కృషి చేయాలని యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కె.వెంకటాచారి అన్నారు. గురువారం మోత్కూరులోని యూటీఎఫ్ కార్యాలయంలో మండలాల బాధ్యులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 7న నల్లగొండలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు భారీగా తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దర్శనం వెంకన్న, అన్నారం సత్తయ్య, శ్రవణ్‌కుమార్, వై.ఎల్లయ్య, వెంకటేషం పాల్గొన్నారు.

## ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**రామన్నపేట :** 1-19 సంవత్సరాల లోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని తహసీల్దార్ సి.లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఆల్బెండజోల్ ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. సమావేశంలో ఎంఈఓ జి.జ్యోతి, వైద్యాధికారి అశ్వినికుమార్, ఎంపీఓ రవూఫ్‌అలీ, హెచ్ఈఓ గోపాల్ పాల్గొన్నారు.

## వైభవోపేతంగా సహస్ర ఘటాభిషేకం



జలబిందెలు ఎత్తుకుని వస్తున్న మహిళా భక్తులు

**భూదాన్‌పోచంపల్లి :** పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సహస్ర ఘటాభిషేక కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. స్థానిక టూరిజం పార్కు నుంచి పవిత్ర జలాలను బిందెలలో తీసుకుని మహిళలు డప్పువాయిద్యాలతో ప్రదర్శనగా వచ్చి దేవాలయంలోని శివలింగానికి జలాభిషేకం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం పూర్ణాహుతి, ఉదయం శివపంచాయతన యజ్ఞం, పొన్నసేవ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి అంకం యాదగిరి, సహాయకార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రాంచంద్రం, ఆటిపాముల నాగేశ్, పెండెం పాండు, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్టబత్తిని శిరీష, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు**



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

సహస్ర ఘటాభిషేక కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు తడక వెంకటేశం, పట్టణఅధ్యక్షుడు భారత లవకుమార్, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, చేనేత నాయకులు సూరెపల్లి రమేశ్, కర్నాటి బాలరాజు, ఉప్పలయ్య, రాము, సీత సుధాకర్, ఏలే హరిశంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**పన్నుల వసూళ్లకు సహకరించాలి**

**మోత్కూరు :** పన్నుల వసూళ్లకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం రోడ్లపై చెత్తా చెదారం లేకుండా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**బెల్టు దుకాణాల్లో తనిఖీలు**

**మోత్కూరు :** మున్సిపాలిటీలోని పలు బెల్టు దుకాణాలపై గురువారం రాత్రి పోలీసులు తనిఖీ చేశారు. ముక్కెర్ల శ్రీనివాస్ ఇంట్లో పలు మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నాగరాజు తెలిపారు.

**లాడ్జిల్లో పోలీసుల సోదాలు**

**భువనగిరిటౌన్ :** పట్టణంలోని పలు లాడ్జీల్లో పోలీసుల గురువారం సోదాలు నిర్వహించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించా రు. సోదాల్లో పట్టణ ఇన్‌స్పెక్టర్ కె. సురేష్‌కుమార్, ఎస్సైలు లక్ష్మీనారాయణ, కుమారస్వామి పాల్గొన్నారు.

**క్యాలెండర్ ఆవిష్కరణ**

**భువనగిరి :** తెలంగాణ పారా మెడికల్ ఆఫీసర్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్, డైరీని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డీఎంహెచ్ఓ మనోహర్ అన్నారు. నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శిల్పిని, లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయిశోభ పాల్గొన్నారు.

**మంటలార్పిన అగ్నిమాపక సిబ్బంది**

**గుండాల :** మండల కేంద్రంలోని డంపింగ్ యార్డులో గ్రామ పంచాయతీ కార్మికులు చెత్తను కాలబెట్టేందుకు నిప్పు పెట్టారు. దీంతో మంటలు చెలరేగి పక్కనే ఉన్న రామసముద్రం చెరువు సమీపంలో గల చెట్లతో పాటు గడ్డి అంటుకుని మంటలు చెలరేగాయి. మంటలు ఆర్పేందుకు గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతులు ప్రయత్నం చేసినా మంటలు అదుపులోకి రాలేదు. మోత్కూరు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలార్పారు.


**ఉచిత వైద్య శిబిరం**

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌కు చెందిన నవీన ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉచిత అంబులెన్స్ సేవలను ప్రారంభించారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



మోత్కూరు : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



రామన్నపేట : సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

**మోత్కూరు :** ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గాంధీనగర్ కాలనీలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, నాయకులు మెంట నగేష్, జిట్ట నరేష్, నిమ్మల రమేష్, సైదులు, యాదగిరి, ప్రవీణ్, అయాజ్, బాబర్, రమేష్, గుర్రం లక్ష్మినర్సింహ్మరెడ్డి, గుండగోని రామచంద్రు, అవిశెట్టి అవిలుమల్లు, మందుల సురేష్, సుంకిశాల అనిల్, మెంట నర్సింహ్మా, కూరెళ్ల శ్రీరాములు, పరశురాములు, ముత్తయ్య, లింగయ్య, పక్కీర్, యాదయ్య పాల్గొన్నారు.

**రామన్నపేట :** ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ వివిధ ప్రజాసంఘాల నాయకులు గురువారం మండలం కేంద్రంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కొమ్ము శేఖర్, గురుకు శివ, నోముల ప్రవీన్, బొడ్డు శంకరయ్య, ఎం.చంద్రయ్య, మేడి క్రిష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్ మార్కెట్ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, నాయకులు గోదాసు పృద్వీరాజ్, వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేశం, బండ అంజిరెడ్డి, లెంకల ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు నిర్ణయాన్ని విరమించుకోవాలి

**చౌటుప్పల్ :** ఎస్సీ వర్గీకరణ అమలు నిర్ణయాన్ని విరమించుకోవాలని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర అధికార ప్రతినిధి శేపూరి నర్సింహ హెచ్చరించారు. పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం సీఎం రేవంత్‌రెడ్డి హడావుడి చేస్తున్నాడని ఆరోపించారు. వర్గీకరణ పేరుతో తమలో తమకు తగవులు పెడుతున్నారన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు 18శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు ఎడ్ల లింగస్వామి, సాతిరి రమేష్, శంకర్ పాల్గొన్నారు.

**సీఎం దిష్టిబొమ్మ దహనం**

**సంస్థాన్ నారాయణపురం:** ఎస్సీ వర్గీకరణ అమలును ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు ఈసం సోమశ్వర్, ప్రధాన కార్యదర్శి గాలిబ్‌రోషన్, మల్లేష్, నర్సింహ్మా, సతీష్, గాలయ్య, శంకరయ్య పాల్గొన్నారు.